జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక


మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 23-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 403 పేజీలు: 4 వెల : రూ.7

# మంగమ్మా.. మాకొద్దమ్మా!





అయ్యా!

నేను దేవునల్తాడ అంగన్వాడి ... దుంపల మంగమ్మ Health Educator ...


B. Parvathi C.A.W.W
M. Nirmala. C.A.W.W
A. Chandrika. (A.W.H)
K. Neelaveni (A.W.H)

* హెల్త్ ఎడ్యుకేటర్ పనితీరుపై విమర్శలు * ఇష్టారాజ్యంగా విధులకు హాజరు * వేతనం ఒక చోట.. విధులు మరోచోట * అధికారులు ప్రశ్నిస్తే చస్తా, కేసులు పెడతా అంటూ బెదిరింపులు * హెచ్ఈ తీరుపై వైద్య సిబ్బంది ఆగ్రహం * ఐయిుడిపై అవగాహన కల్పించని హెచ్ఈ * మెమో ఇచ్చినా డోంట్ కేర్ అంటున్న హెచ్ఈ * పిహెచ్‌సిలోనే ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ఆమె ప్రత్యేకత * ఎమ్మెల్యే శిరీష వద్దకు చేరిన గోవిందపురం పీహెచ్‌సీ పంచాయతీ

**వజ్రపుకొత్తూరు/సంతబొమ్మాళి, జూలై22(నేడు న్యూస్):** వజ్రపుకొత్తూరు మండలంలో గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ (హెచ్ఈ) దుంపల మంగమ్మ విధులకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారు తెలియదు. ఆమెకు ఇష్టం వచ్చినప్పుడు విధులకు వస్తారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పిహెచ్సిలో ఉండవలసి ఉన్న ఆమెకు నచ్చినపుడే వస్తారు. ఆమె బయోమెట్రిక్ ఇన్, అవుట్ ఎప్పుడు సమయానికి వేస్తారో ఎవరికీ తెలియదు. వేతనం ఒకచోట తీసుకుంటూ విధులు గోవిందపురం నిర్వహిస్తుంటారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేసి సిబ్బందికి లైకులు కొట్టమని చెబుతుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎడ్యుకేటర్‌ని నియమించిన ప్రజలకు సరైన సేవలు అందడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామాలలో నేషనల్ ప్రోగ్రామ్స్‌తో పాటు ఆరోగ్యంపై, ఐయుడిపై అవగాహన కల్పించాల్సిన హెచ్ఈ నేటి వరకు అటువంటి ప్రయత్నం చేయడం లేదని కొన్ని కార్యక్రమాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. విధులు బయోమెట్రిక్ విధానంపై వైద్యాధికారులు ప్రశ్నిస్తే చస్తానని, కేసులు పెడతానని బెదిరిస్తున్నట్లు సమాచారం. ఆమెకు మెమో జారీ చేసిన తీరు మారలేదని వైద్య సిబ్బందే చెబుతున్నారు. హెచ్ఈ తీరుతో వైద్య సిబ్బంది విసిగి వేసారి అంతా మూకుమ్మడిగా సెలవులు పెట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. హెచ్ఈ పనితీరు పనితీరుపై కొందరు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. మరికొందరు ఈ పంచాయతీని పలాస ఎమ్మెల్యే శిరీష వద్దకు తీసుకువెళ్లారు. గోవిందపురం పిహెచ్సిలో ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి హెచ్ఈపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం కాజేసిన హెచ్ఈ

దేవునల్తాడ అంగన్వాడి కేంద్రానికి సందర్శించడానికి వెళ్లిన హెల్త్ ఎడ్యుకేటర్ దుంపల మంగమ్మ బాలామృతం మిల్క్ ప్యాకెట్లు తీసుకుపోయేవారని అంగన్వాడి కేంద్రాల్లో ఇష్టారాజ్యంగా పెద్దపెద్ద కేకలతో వ్యవహరించే వారిని గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి లిఖితపూర్వకంగా అంగన్వాడి సిబ్బంది ఫిర్యాదు చేశారు. అంగన్వాడి సిబ్బందితో పాటు పిల్లలు స్థానికులు ఇబ్బంది పడుతున్నారని ఆమె భారీ నుండి తప్పించాలని ఫిర్యాదులో అంగన్వాడీ సిబ్బంది కోరారు.



Dumpala Mangamma (Health Educator) month of May 2025 employee no 0107805

| Date | Day Type | Attendance Status | In-Time | Mid-Time | Out-Time | Late Durat |
|---|---|---|---|---|---|---|
| 01 May 2025 | W | OP | 09:05 AM | 12:45 PM | 04:00 PM | - |
| 02 May 2025 | W | OP | 09:05 AM | 04:01 PM | 04:52 PM | - |
| 03 May 2025 | W | P | 08:59 AM | 10:28 AM | 04:36 PM | - |
| 04 May 2025 | WO | L | - | - | - | - |
| 05 May 2025 | W | L | - | - | - | - |
| 06 May 2025 | W | L | - | - | - | - |
| 07 May 2025 | W | L | - | - | - | - |
| 08 May 2025 | W | L | - | - | - | - |
| 09 May 2025 | W | P | 09:07 AM | 10:13 AM | 04:22 PM | - |
| 10 May 2025 | W | OP | 08:55 AM | 12:03 PM | 04:30 PM | - |
| 11 May 2025 | WO | L | - | - | - | - |
| 12 May 2025 | W | OP | 09:01 AM | 02:08 PM | 05:14 PM | - |
| 13 May 2025 | W | L | - | - | - | - |
| 14 May 2025 | W | OP | 09:01 AM | 09:51 AM | 04:22 PM | - |
| 15 May 2025 | W | OP | 09:05 AM | 11:34 AM | 04:18 PM | - |
| 16 May 2025 | W | OP | 08:55 AM | 10:43 AM | 03:59 PM | - |
| 17 May 2025 | W | OP | 08:48 AM | 01:15 PM | - | - |
| 18 May 2025 | WO | L | - | - | - | - |
| 19 May 2025 | W | OP | 08:54 AM | 10:29 AM | 05:10 PM | - |
| 20 May 2025 | W | OP | 09:08 AM | 09:11 AM | 04:32 PM | - |
| 21 May 2025 | W | OP | 09:01 AM | 02:05 PM | 04:12 PM | - |
| 22 May 2025 | W | OP | 08:55 AM | 11:10 AM | 04:03 PM | - |
| 23 May 2025 | W | OP | 09:07 AM | 01:38 PM | 06:00 PM | - |
| 24 May 2025 | W | OP | 08:58 AM | 01:02 PM | 04:50 PM | - |
| 25 May 2025 | WO | L | - | - | - | - |
| 26 May 2025 | W | L | - | - | - | - |
| 27 May 2025 | W | OP | 08:42 AM | 02:17 PM | 04:17 PM | - |
| 28 May 2025 | W | OP | 08:03 AM | 01:33 PM | 04:24 PM | - |
| 29 May 2025 | W | OP | 08:55 AM | 01:54 PM | 05:37 PM | - |
| 30 May 2025 | W | OP | 09:00 AM | 01:30 PM | 04:35 PM | - |
| 31 May 2025 | W | OP | 09:08 AM | 12:28 PM | 04:51 PM | - |

# శ్రీకూర్మం నక్షత్ర తాబేళ్ల.. మిస్సింగ్ మిస్టరీ





* వందల నుంచి 25కు పడిపోయిన తాబేళ్ల సంఖ్య * విస్మయానికి గురవుతున్న భక్తులు, పర్యావరణ వేత్తలు * తక్షణ చర్యలకు పర్యావరణ ప్రేమికుల డిమాండ్



**శ్రీకాకుళం, జూలై 22 (వార్త):** శ్రీకూర్మం పుణ్యక్షేత్రంలోని తాబేళ్ల పార్కులో సంచలనం. ఒకప్పుడు వందల సంఖ్యలో సందడి చేసిన నక్షత్ర తాబేళ్లు ఇప్పుడు కేవలం 25కి తగ్గిపోవడంతో భక్తులతో పాటు పర్యావరణవేత్తలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ అరుదైన జీవ జాతి సంఖ్యలో ఇంతటి భారీ తగ్గుదలకు కారణాలేమిటి? పార్కు నిర్వహణలో లోపాలుంటే ఎవరి బాధ్యత? అటవీ శాఖ తరలింపుల కథ ఎంతవరకు నిజం? జిల్లాలో ఇదే ఇప్పుడు హాట్‌టాపిక్. స్థానిక వర్గాల సమాచారం, వీడియో రిపోర్టుల ప్రకారం గతంలో తాబేళ్ల సంఖ్య వందలలో ఉండేవి. ప్రస్తుతం మాత్రం లెక్కించదగినవి 25 మాత్రమే. దీనికి కారణాలు ఏంటనేది మిస్టరీగా మారింది. ఒకేచోట గుంపులుగా ఉంచడం వల్ల పరస్పరం నలిగిపోవడం, గోడలకు ఆనుకుని చేర్చిపెట్టడం, గాలి ప్రసరణ లేక చనిపోవడం, సంఖ్య పెరగడంతో సంరక్షణ లోపాల వల్లే అవి మృత్యువాత పడుతున్నాయని కొందరు చెబుతున్నారు. అయితే అటవీ శాఖ సలహాతో కొన్నింటిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు అన్న వాదనలు కూడా వినిపించాయి. ఇవన్నీ కలిసి వందల సంఖ్య ఎలా ఆవిరైపోయిందనే ప్రశ్న ఇంకా నిలిచే ఉంది. అధికారిక గణాంకాలు బహిర్గతం చేయాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. శ్రీకూర్మం ఆలయానికి వచ్చే భక్తులు మూలవిరాట్టు దర్శనంతో పాటు నక్షత్ర తాబేళ్లను చూడడానికి వస్తారు. ఇప్పుడు తాబేళ్ల సంఖ్య దారుణంగా తగ్గిపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. "ఇంకేమాత్రం ఆలస్యం చేస్తే భవిష్యత్తులో ఇవే కనిపించకపోవచ్చు" అనే భయం భక్తుల్లో వ్యక్తమవుతోంది.



## పారదర్శకత ఎక్కడ?

తాబేళ్ల సంరక్షణకే ప్రత్యేక పార్కు ఏర్పాటు చేశామని నిర్వాహకులు చెబుతున్నా, సంఖ్య తగ్గుదలపై స్పష్టమైన వివరాలు రావడం లేదు. అటవీ శాఖ, ఎండోమెంట్స్, ఆలయ ధర్మకర్తల మండలి మధ్య సమన్వయం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. చికిత్స, ఆహార సరఫరా, నివాస విస్తీర్ణం, మానిటరింగ్ రిజిస్టర్లు – ఇవన్నీ ప్రజల పరిశీలనకు ఎందుకు అందుబాటులో లేవో ప్రశ్నిస్తున్నారు పర్యావరణవేత్తలు.

## అధికారుల సమాధానం ఏమిటి?

మరణించి నవి ఎన్ని? సహజ మరణాలా, వ్యాధులా, సంరక్షణ వైఫల్యమా? తరలించినవి ఎక్కడికి? రికార్డులు ఎవరితో ఉన్నాయి? జిల్లా అటవీ శాఖ, ఎండోమెంట్ విభాగం, ఆలయ నిర్వాహకులు సంయుక్తంగా స్పష్టీకరణ ఇవ్వాలి అని స్థానిక సామాజిక సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. మిగిలిన 25 తాబేళ్ల కోసం వైద్య పరీక్షలు, పోషకాహారం, విస్తృత పరిమాణం గల సురక్షిత ఎన్‌క్లోజర్ ఏర్పాట్లు తక్షణమే చేయాలని సూచిస్తున్నారు.

## తక్షణ చర్యలకు పర్యావరణ ప్రేమికుల డిమాండ్

సమగ్ర లెక్కింపు (కౌంటింగ్), ఫోటో డాక్యుమెంటేషన్, గత 5 ఏళ్ల మరణాలు/తరలింపుల రికార్డులు పబ్లిక్ చేయాలి, వెటర్నరీ పరీక్షలు, రోగనిర్ధారణ నివేదిక, స్వతంత్ర నిపుణులతో జరిగే ఆడిట్, సంరక్షణ ప్రమాణాలు, గాలి/నీటి నాణ్యత, స్థల విస్తీర్ణం, భక్తులకు పారదర్శక సమాచారం బోర్డు ఏర్పాటు చేయాలి, నెలవారీ అప్‌డేట్ ఇవ్వాలన్న డిమాండ్ పర్యావరణ ప్రేమికుల నుంచి వినిపిస్తోంది. భక్తుల మనోభావాలు, అరుదైన జీవ సంపద రక్షణ, రెండూ సమాన ప్రాధాన్యాలే. నక్షత్ర తాబేళ్ల అసలు కథ వెలుగులోకి రావాలని, బాధ్యులపై చర్యలు తప్పనిసరిగా ఉండాలని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పుడు అధికారులు స్పష్టంగా మాట్లాడతారా? లేక మిస్టరీ కొనసాగుతుందా? గతంలో తాబేళ్లు సజీవ దహనమై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద దుమారం చెలరేగిన నేపథ్యంలో ఇప్పుడు వాటి సంఖ్య పూర్తిగా తగ్గిపోవడం మరో వివాదానికి కారణం కానుంది.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సుపరిపాలనలో తొలి అడుగులో కలమట



**కొత్తూరు, జులై 22(వార్త):** మదనాపురం గ్రామ పంచాయతీ లో మంగళవారం నాడు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలమట వెంకటరమణ మూర్తి గ్రామస్థులకు మంచి పాలనపై అవగాహన కల్పిస్తూ, స్థానిక సమస్యలపై ఆ గ్రామ ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో త్రినాథరావు, బర్రి గోవిందరావు, కోప్పల రామకృష్ణ, కరెన్న, గజపతి, రాజశేఖర్, సోమేశ్వరరావు మాస్టర్, పిండి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల..

# సమస్యలు పరిష్కరించండి



**పలాస, జులై 22(వార్త):** కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని పలాస డివిజన్ షిఫ్ట్ ఆపరేటర్స్ తన న్యాయమైన డిమాండ్లును పరిష్కరించాలని కోరుతూ డివిజన్ అధ్యక్ష ,కార్యదర్సులు కె .గిరీశ్వర రావు, గార రాజారావుకు వినతిపత్రం మంగళవారం అందజేశారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు తెలంగాణ తరహాలో సంస్థలో విలీనం చేసి డైరక్టు పేమెంట్ ఇప్పించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. డైరెక్టు పేమెంట్ సంస్థలో విలీనం అన్న విషయాన్ని మన 1104 యూనియన్ తెరపైకి తెచ్చినది. ఇది మన 1104 యూనియన్ వారికే సాధ్యమగును. దయచేసి ఈ విషయాన్ని అమలు పరచి 25వేల కుటుంబాల మొఖాలలో చిరునవ్వులు చిందించి వెలుగులు నింపిస్తారని కోరుకుంటూ ఎంతో ఆశతో కార్మికులుగా ఎదురుచూస్తున్నాము. జె.యల్.యమ్. రిక్రూట్మెంట్ పాత పద్ధతి ప్రకారం జె.యల్.యమ్. రిక్రూట్మెంట్ 2007, 2014లో ఎలాగైతే జె.యల్.యమ్. రిక్రూట్మెంట్ జరిగి ఇన్ సర్వీస్ వాళ్లకి జె.యల్.యమ్ పోస్టులు ఇచ్చారో మళ్లీ పాత పద్ధతి ప్రకారంగానే ఇన్సర్వీస్ వాళ్లకి జె. యల్.యమ్ పోస్టులు ఇప్పించవలసినదిగా డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వాళ్లకి ప్రతీ సం?కి ఒకటి, రెండు చొప్పున్న మన 1104 యూనియన్ మీటింగ్ కండక్ట్ చేసేవాళ్లు. కావున అదే విధముగా మళ్లీ పాత విధానముగా మీటింగ్ కండక్ట్ చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇప్పించవలసినదిగా, కొత్తగా జాయిన్ అయిన షిఫ్టు ఆపరేటర్కు పాత షిఫ్టు ఆపరేటర్ జీత భత్యాలు ఇప్పించవలసినదిగా డిమాండ్ చేశారు.10 సం?లు సర్వీసు ఇంక్రిమెంట్ ఇప్పించవలని, ప్రతి 6 నెలలకు ఒక వి.డి.ఎ చొప్పున్న ఇచ్చేవారని, ఇప్పుడు అది తీసివేయడం జరిగిందని, మళ్లీ దానిని అమలుపరచవలసినదిగా కోరారు. 2022 పి.ఆర్.సి. ఏరియర్స్ ఇప్పించవలసినదిగా, సంవత్సరానికి 15 సి.యల్. ఇప్పించవలసినదిగా కోరుకుంటున్నామని వేడుకున్నారు. వినతి పత్రం అందించిన వారిలో కింతలి శంకర్, మురళి, మద్దిల పాపారావు కుందు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



**సరుబుజ్జిలి, జులై 22(వార్త):** రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ కాబడిన పలువురు ఉపాధ్యాయులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. వారిని ఘనంగా సత్కరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తిరి రామ కృష్ణారావు అధ్యక్షతన స్థానిక సర్పంచ్ రమణమూర్తి, ఉపసర్పంచ్ హరిష్, విద్య కమిటీ చైర్మన్ బెవర రాజేశ్వరి, స్థానిక నాయకులు ఉపాధ్యాయులను సన్మానించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎన్నో విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మార్కులు వచ్చాయన్నారు. ఇదే స్ఫూర్తితో వారు బదిలీపై వెళ్లే పాఠశాలల్లోనూ ఇవే ఫలితాలను విద్యార్థులకు అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెల్లిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలపై చైతన్యమే లక్ష్యం



**మందస, జులై 22(వార్త):** యువత చెడు వ్యసనాలకు గురి కావద్దని, దీనిపై యువతను చైతన్యం చేస్తున్నారు. మందస మండలంలోని బొగాబంద గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమార్నాయక్ ఈ టీజర్ ను ఆవిష్కరించారు. తల్లిదండ్రులకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా యువకులు, చెడు వ్యసనాలకు ఆకర్షితులై ఎంతో మంచి భవిష్యత్ ఉన్న యువకులు చెడుదారిలో నడుస్తున్నారని, దీనిపై అవగాహన కల్పించడమే ఈ ఫిల్మ్ లక్ష్యమని డాక్టర్ కుమార్ నాయక్ చెప్పారు. పలాస పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేస్తున్నామన్నారు. పలాసలో తక్లా తగువు అని టైటిల్ పెట్టామని, ఇది స్ఫూఫ్ మాత్రమేనన్నారు. నేటి సమాజంలో సమకాలిన పరిస్థితులపై నిండు నూరేళ్లు మంచి భవిష్యత్ ఉన్న కొంతమంది యువకులు భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారన్నారు. ఒకసారి నష్టపోతే జీవితాంతం బాధ పడాల్సి ఉంటుందన్న కాన్సెప్ట్ ఈ స్ఫూఫ్ ఫిల్మ్ను నిర్మిస్తున్నామన్నారు. తర్లాకోట బోయ్స్ క్రియేషన్ సారధ్యంలో పలాసలో తర్లా తగువు చిత్రీకరణ జరిగిందన్నారు. దర్శకునిగా సంతోష్ కుమార్, డీఓపీగా విజయ్, ఎడిటర్గా రాజు, పింటూ, హీరోగా వెంకటగిరి, విలన్గా సోమేశ్వరరావు నటించారన్నారు. ఇటువంటి చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలని డాక్టర్ కుమార్ నాయక్ కోరారు.

# సమస్యలతో ఉద్దానం సతమతం

**ప్రజలను వేధిస్తున్న కిడ్నీ వ్యాధులు, ఎయిర్ పోర్ట్**

**గిట్టుబాటు ధరల్లేక రైతాంగం విలవిల**

**రాష్ట్ర రైతు కూలీ సంఘం కోశాధికారి రమేష్**

**మందస, జులై 22(వార్త):** ఉద్దానంలో రైతుల పరిస్థితి దినదినగండంగా మారిందని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోనేరు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిత్లీ తుఫానుతో ఉద్దానం అతలాకుతమయ్యిందని, రైతుల జీవితాలు అధ్వాన్నస్థితికి చేరుకున్నాయన్నారు. ఓ వైపు కిడ్నీవ్యాధి ప్రజలను మరణ శయ్యపైకి తీసుకెళ్లగా.. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు ఆందోళన చెందుతున్నాం న్నారు. ఈ తరుణంలో ప్రభుత్వాలు ఆదుకోవాల్సింది పోయి, ఉద్దానం రైతులకు పిడుగులా కార్గో ఎయిర్ పోర్టు తెరపైకి తీసుకువచ్చిందన్నారు. ఉద్దానంపై ప్రభుత్వాలు ఎందుకు పగ పట్టాయో అర్థం కావడంలేదన్నారు. పచ్చని ఉద్దానాన్ని నాశనం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది ఘోరమన్నారు. ఇస్తావా లేక చస్తావా అనే చందంగా గ్రామాల్లో భయోభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ ప్రజాస్వామ్య దేశంలో కనీసం చర్చించుకునేందుకు విలువ లేకుండా చట్టాన్ని తమ చుట్టంగా చేసుకుంటూ విధ్వంసానికి పాల్పడ్డాన్ని ఉద్దాన జీడి రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. గురుపూజోత్సవం రోజున రాష్ట్రములో రెండు కోట్ల మొక్కలు నాటి గిన్నిస్ బుక్ రికార్డు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించి, అదే సహజ వనరులు కాపాడుకుంటున్న పచ్చని పర్యావరణాన్ని కూల్చివేయడానికి పూనుకోవడం ముఖ్యమంత్రి రెండో నాలుకల ధోరణిగా ఉందన్నారు. ఇప్పటికే కిడ్నీ వ్యాధులతో దినదినగండంగా గడుపుతున్న ఉద్దానములో కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో మరో పిడుగు పడినట్లు అయిందని, రైతులు మొర్రో అంటున్నారన్నారు. కార్గో ఎయిర్పోర్టు ప్రతిపాదనను విరమించుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా దేశం పార్టీ నాయకత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రజలకు వ్యతిరేకంగా పని చేసే పాలకులు ఎల్లకాలం పాలన చేయలేరన్నారు.



## కాలువల్లో పూడిక తొలగింపు

**మందస, జులై 22(వార్త):** కొత్తపల్లి పంచాయతీ సర్పచ్ సేనాపతి దివ్య, మురళీ ఆధ్వర్యంలో పంచాయతీ గ్రామాలైన కొత్తపల్లి, ముకుందపురం రైతుల సహకారంతో ఇరు గ్రామాలకు సంబంధించిన ప్రధాన పంట కాలువ పూడికలను ప్రోక్లైన్ సహాయంతో తొలగించారు. వెంకటవరదరాజపురం సమీపంలో గల లోగాయి నుండి ఎత్తాపొలము పరువు వరకు సుమారుగా 4కిలోమీటర్లు పొడవునా గ్రామాల ప్రధాన పంటకాలువలో వివిధ రకాల చెట్లు, ముళ్ల పొదలతో పేరుకుపోయింది. పంట పొలాలకు అవసరమైన నీరు సరిగా అందకపోవడంతో రైతులు గత కొన్నేళ్లుగా చాలా ఇబ్బందులు పడుతూ ఉన్నారు. సమస్యను సర్పంచ్ దివ్య దృష్టికి రైతులు తీసుకువెళ్లడంతో, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు సహకారంతో పూడికలను ప్రోక్లైన్ సహాయంతో తొలగిస్తున్నట్టు దివ్య చెప్పారు. ఖరీఫ్ సీజన్ కావడంతో కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తొలగించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ దివ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతులు వారితో పాటుగా సేనాపతి ఈశ్వరరావు, తెప్ప గోపి, అన్నెపు సుధాకర్, మూల గణపతి, గోపీకృష్ణమహంతి, బమ్మిడి కృష్ణారావు, పినకానజగన్నాయకులు, సువ్వారి శ్రీరాములు, యవ్వారి నారాయణ, బమ్మిడి విష్ణుమూర్తి, యవ్వారి సోమనాథం, బాడ వాసుదేవరావు, కోమటి బాబురావు, దువ్వాడ కృష్ణమూర్తి, గ్రామాల ఇతర పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



# అనమిత్ర టౌన్షిప్ ఇకపై 'అనమిత్ర హిల్స్'

**నూతన కార్యవర్గం ఏర్పాటు**

**శ్రీకాకుళం, జులై 22(వార్త):** ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం.పురం రోడ్డులోని ట్రిపుల్ ఐటీ కళాశాల వెనుక, ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నట్టుగా ఉన్న అనమిత్ర టౌన్ షిప్ ఇకపై 'అనమిత్ర హిల్స్'గా మారింది. ఈ మేరకు హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ సాధారణ సభలో కీలక మార్పు చోటు చేసుకుంది. తమ టౌన్షిప్ పేరును ఇకపై లి'అనమిత్ర హిల్స్'లిలిగా మార్చాలని నిర్ణయించారు. దీంతో పాటు 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో కె.ఎం.వి. ప్రసాదరావు అధ్యక్షుడిగా, కుప్పిలి లక్ష్మణరావు ఉపాధ్యక్షుడిగా, బస్వ జగదీశ్ కార్యదర్శిగా, సిహెచ్. రవి బాబు సంయుక్త కార్యదర్శిగా, బెండి వి. శ్రీనివాసరావు కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు పి. కృష్ణకుమారి, సిహెచ్ త్రివేణి, ఎం. పుణ్యవతి, బి. జగన్మోహనరావు, జాకబ్ అధికారి, జి. లక్ష్మీనారాయణ సభ్యులుగా ఎంపికయ్యారు.

**కార్యవర్గ ముఖ్య నిర్ణయాలు:**

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం కాలనీ అభివృద్ధి లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలను ప్రకటించింది. కాలనీ నిర్వహణకు సంబంధించిన నెలవారీ నిర్వహణ పనుల కోసం వసూళ్లను పటిష్టంగా, సమర్థవంతంగా సేకరించేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా, కాలనీ పరిరక్షణ, నిర్వహణ పనుల పర్యవేక్షణ కోసం పి. నాగరాజును కేర్టేకర్గా నియమించారు. ఆయనకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం చెల్లించనున్నారు. ఇప్పటికీ ఖాళీ స్థలాలుగా ఉంచిన సభ్యుల నుంచి ఇకపై ఏడాదికి కనీసంగా రూ. వెయ్యి చొప్పున జంగిల్ క్లియరెన్స్ లాంటి నిర్వహణ కోసం వసూలు చేయాలని నిర్ణయించారు.

**భవిష్యత్ ప్రణాళికలు:**

ఈ సభలో తీసుకున్న మరో ముఖ్యమైన నిర్ణయం ఏమిటంటే, కాలనీ లేఅవుట్, ముఖ్య సమాచారం స్పష్టంగా తెలియజేసేందుకు వీలుగా ఒక సెంట్రల్ లేఅవుట్ బోర్డును ఏర్పాటు చేయడం. అలాగే అన్ని స్తంభాలకు వీధిలైట్లను ఏర్పాటు చేయడం. ఈ సందర్భంగా అనమిత్ర హిల్స్ నివాసితుల తరఫున నూతన కమిటీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి, నివాసితుల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బీజేపీ జిల్లా మహిళా కార్యదర్శిగా కాపల దమయంతి



**కొత్తూరు, జులై 22(వార్త):** బీజేపీ జిల్లా మహిళా కార్యదర్శిగా కొత్తూరుకి చెందిన కాపల దమయంతి ని నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీలో చేరిన కొద్ది కాలానికే పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, కొత్తూరు మండలంలో బీజేపీని బలోపేతం చేయడంలో ఆమె చూపిన సమర్పణ, చొరవ కారణంగా ఈ నియామకం జరిగిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా కాపల దమయంతి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ,పార్టీ పట్ల నిబద్ధతతో పని చేస్తానని అన్నారు.అలాగే కొత్తూరు మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## రిటైర్డ్ ప్రిన్సిపల్ 'పున్నయ్య'కు పలువురు పరామర్శ

**మందస, జులై 22(వార్త):** మందస మండలంలోని మఖరజోల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపల్ మజ్జి పున్నయ్య మాతృమూర్తి, శతాధిక వృద్ధురాలు మజ్జి లక్ష్మీదేవి (103) మరణించారు. ఆమెకు పున్నయ్యతో పాటు న్యాయవాది మజ్జి ధర్మారావు కూడా ఉన్నారు. ఎంతో మంచిపేరున్న ఈ కుటుంబంలో కుటుంబపెద్దగా పేరున్న లక్ష్మీదేవి మరణంతో మజ్జి కుటుంబానికి సంతాపం తెలియజేస్తున్నారు. ప్రముఖవైద్యులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, హనుమంతు మురళీమోహన్ దొర, పున్నయ్యకుటుంబాన్ని పరామర్శించారు. కాళింగ కులపెద్దగా ఆయన మజ్జి కుటుంబానికి సంతాపం తెలిపారు. లక్ష్మీదేవి లేని లోటు తీర్చలేనిదన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారితో పాటు మజ్జి షణ్ముఖరావు, వాయలపల్లి మురళీమోహన్ రావు కూడా ఉన్నారు.

## రిటైర్డ్ ఎంఈఓ మట్ట వాసుదేవం ఆకస్మిక మృతి



**మందస, జులై 22(వార్త):** మందస మండలంలోని భైరిసారంగపురం గ్రామా నికి చెందిన మట్ట వాసుదేవం మాస్టారు ఆకస్మికంగా మరణించారు. కుమార్తె సుమిత్రదేవి ఇంటికి ఒడిషా వెళ్లిన ఆయన అక్కడే గుండెపోటుతో మర ణించినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. అక్కడ నుంచి ఆయన భౌతికాయాన్ని భైరిసారంగపురం తీసుకువచ్చారు. ఎంతో ఉత్తమునిగా, సౌమ్యు నిగా, మంచిమనిషిగా వాసుదేవంనకు గుర్తింపు ఉంది. 2001వ సంవత్సరంలో ఆయన ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండు రోజుల క్రితం మందస లో శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125వసంత వేడుకలు హాజరై, ఎంతో ఉల్లాసంగా గడిపారు. అదే ఫంక్షన్ లో ఆయనకు పూర్వ విద్యార్థులు సన్మానం కూడా చేశారు. తమ గురువు ఇకలేరన్న వార్త తెలుసుకున్న విద్యార్థులు వాసుదేవం అంత్యక్రియలకు తరలివెళ్లారు. సుమారుగా 35ఏళ్ల పాటు ఉపాధ్యాయ జీవితం గడిపిన ఆయన మరణంపై పలువురు సంతాపం తెలిపారు.

## విద్యార్థుల్లో సంకల్పం ఉండాలి




**మందస, జులై 22(వార్త):** విద్యార్థి దశ నుంచే మంచి భవిష్యత్ సాధించాలన్న సంకల్పం ఏర్పరుచుకోవాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందస పట్టణంలోని వివేకానంద విద్యానికేతన్ స్కూల్లో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు నడత నడవకూడదని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నిజం చేయాలని కోరారు. చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ కృషి, పట్టుదల, అంకితభావంతో చదువుకోవాలని హితవు పలికారు. మొబైల్ ఫోన్లకు అలవాటు పడవద్దని, ఆన్లైన్ గేమింగ్స్ బెట్టింగ్ లు చేయవద్దని సూచించారు. విద్యార్థినిల పట్ల మంచిగా ఉండాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంకల్పం, నారీశక్తిలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్కూల్ హెచ్ఎం పైల కోటేశ్వరరావు, బొడ్డపాటి కామేశ్వరరావు, బోర ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## అనాథలైన చిన్నారులకు రూ.50వేలు సాయం

**నరసన్నపేట, జులై 22(వార్త):** నరసన్నపేట మండలం దేవాది గ్రామానికి చెందిన బండి కృష్ణ, స్వాతి దంపతులకు మోహిని, యోగిత అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లి స్వాతి క్యాన్సర్‌తో, తండ్రి కృష్ణ బైక్ ప్రమాదం మృత్యువాత పడడంతో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలారని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవా సంఘం వాళ్ళు వెంటనే స్పందించి పలువురు దాతల ద్వారా సేకరించిన 50,000 రూపాయలు చిన్నారులకు అందజేసి.. ఇద్దరు పిల్లల పేరున ఫిక్సిడ్ డిపోజిట్ చేయమని గ్రామ సర్పంచ్ యమ్.రాము ని కోరినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సామాజిక స్పృహతో ముందుకు వచ్చి సాయం అందివ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు యన్.సింహాచలం, ధర్మవపు పూర్ణాచారి, పిల్లల రమేష్, ఉంగరాల గోవిందరావు పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే..!



**-అధ్వానంగా ఆసుపత్రి రహదారి**
**(సరుబుజ్జిలి)**

చినుకు పడితే చిత్తడే..!అధికారులూ పట్టించుకోండయ్యా..సరుబుజ్జిలి వార్తా.- సరుబుజ్జలి మండలం పరిధిలోని ఏళ్ల తరబడి హాస్పిటలీకి వెళ్లి దారి అంటే భయం వేస్తుంది. రోడ్లకు మరమ్మతులు చేయకపోవడం, ఇటీవల కురిసిన వానలకు మండల, గ్రామ రహదారులైతే మరీ అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి.. రాత్రివేళల్లో సరిగా కనిపించక గుంతల్లోపడి వాహనదారులు పేషెంట్ లు ప్రమాదాల బారినపడుతున్నారు. హాస్పిటల్ లో కి వెళ్ళి అంటే బయం వేస్తుంది ద్విచక్రవాహనంపైనే కాదు.. కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు. మండలంలోని హాస్పిటల్ వరకు వెళ్లే దారి గుంతలుపడి ప్రయాణించడానికి వీలులేకుండా తయారైంది.

# ప్రకృతి వ్యవసాయం చేద్దాం.. నేలతల్లి ఆరోగ్యం కాపాడుదాం






**కొత్తూరు, జులై 22(వార్త):** గూనభద్ర, కలిగాం, బమ్మిడి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వడం కోసం జిల్లా వ్యవసాయ అధికారులు అడిషనల్ డిపిఎం ధనుంజయరావు , ఎన్ ఎఫ్ ఎ (%చీఖీూ%) గోవింద్ రెడ్డి మంగళవారం నాడు ఆయా గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా, అంపిలి బుచ్చిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు కాంపాక్ట్ బ్లాక్‌లలో వరి ఎదలో నవధాన్యాల సాగు మరియు వరి దమ్ములో నవధాన్యాల సాగు పంటల పరిశీలన చేపట్టారు. వరి ఎదలో నవధాన్యాలను సాగుచేయడం వల్ల వరి మొక్కలు వడలిపోకుండా ఆరోగ్యంగా పెరుగుతాయని గమనించగా, నవధాన్యాలు లేని పంటలలో మొక్కలు ఎండకు ఓదిలిపోవడం స్పష్టమైంది.ఈ నేపథ్యంలో, అధికారులు రైతులకు ఎదలో నవధాన్యాల సాగు ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అంతేగాక, పంట పొలాల గట్లపై కూరగాయలు సాగు చేస్తే, కుటుంబ అవసరాలకు అవసరమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చు, అలాగే అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం ధనుంజయరావు, ఎన్ ఎఫ్ ఎ గోవింద్ రెడ్డి, ఎమ్ టీ సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జి రవి, ఐసీఆర్‌పీలు మొఖలింగం, చిన్న, బాలకృష్ణ, ఆదర్శ రైతు అంపిలి బుచ్చిబాబు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

**పలాస, జులై 22(వార్త):** ప్రకృతి వ్యసాయం చేసి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డిపిఎం) పూజారి సత్యన్నారాయణ అన్నారు. పలాస మండలం టెక్కలిపట్నం పంచాయితీ మోదుగలపుట్టి గ్రామంలో అవుగాన తిరుపతిరావు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యసాయ సహాజవనరుల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా కేంద్రంలో తయారీ చేసిన ద్రవజీవామృతం, నేమాస్త్రం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం, దశపత్రి ద్రావణం, తూటికాడ కషాయంల తయారిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో అతి తక్కువ ధరకు లభించే ద్రావణాలు, కషాయాలను రైతులంతా ఉపయోగించుకొని, పంటల్లో వచ్చే పురుగులు, తెగుళ్ళును నివారించుకోవచ్చునని సూచించారు. అనంతరం వరి యదలో వేసిన అంతరపంటల విత్తనాల పక్రియను చేసే (పిఎండిఎస్) క్షేత్రాలను సందర్శించారు. యదలో కలుపుకోసం రసాయనిక మందులు వాడకుండా ఏ విధంగా కలుపును తొలగించుకోవాలో వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంటి సూర్యనారాయణ, ఎన్ నాగరాజు, నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షులు అవుగాన షణ్ముఖరావు, ఐసి ఆర్పిఎస్ పాపారావు, కూర్మారావు, వెంకటలక్ష్మి మెంటర్ తిరుపతిరావు గ్రామ పెద్దలు, రైతులు తదితరలు పాల్గోన్నారు.

# నిజాలను నికర్సుగా బయటపెట్టండి

**-పలాస ఎమ్మెల్యే శిరీష**



**పలాస, జులై 22(వార్త):** పాత్రికేయుల వృత్తి పవిత్రమైందని, జర్నలిజాన్ని భూతద్దంలో చూపెట్టకుండా నిజాలను సాక్షాదారులతో చూపెట్టాలని అదే నిజమైన జర్నలిజం అవుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం జరిగిన ట్రాఫిక్ అడ్వైజరి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాశిబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో పలాస కు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందని అయితే ఇక్కడ సుమారు వందమంది పాత్రికేయులు పనిచేస్తున్నారని సమాజ హితము కాకుండా కొంతమంది పాత్రికేయులు తమ నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తూ పత్రిక విలువలను బ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. తమకు సంబంధం లేని అనేక అంశాలపై తనకు తన భర్తకు ప్రమేయం ఉందని ఉద్దేశ పూర్వకంగా రాస్తున్న వార్తలు తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నారని ఆమె వాపోయారు. తాను ఇంత కాలము వీటిని సహిస్తూ వచ్చాననని, తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యక్షంగా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా తనపై అర్థము లేని ఆరోపణలు చేస్తూ వార్తలు పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కాశిబుగ్గ డిఎస్పి కి ఆమె లిఖిత పురోకంగా ఫిర్యాదు చేశారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక అగచాటులకు గురిచేసిన మాజీ మంత్రి శ్రీదిరి అప్పలరాజు పై ఆమె విరుచుకుపడుతూ బురదలో పుట్టిన మంత్రి బురద ఆలోచనలతో పలాస నియోజకవర్గాన్ని బ్రష్టు పట్టిస్తున్నారని మంది పడ్డారు. అన్నారు. ప్రజాస్వామిక జీవితములో ఒక శాసన సభ్యురాలుగా తాను ఏమైనా తప్పు చేస్తే ఫిల్టు పెట్టి అడిగే హక్కు మీడియాకు ప్రతి ప్రజాస్వామ్యక వాదికి ఉందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను మీడియా ప్రతినిధులు అందరినీ తప్పు పట్టడం లేదని కొంతమంది మీడియా ముసుగులో తప్పులను ఒప్పుగా ఉప్పులను తప్పుగా రాస్తూ తన ప్రతిష్టకు భంగం కలిగించే ఏ ఈ ఒక్క వ్యక్తిని కూడా వదిలి పెట్టేది లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పలు సంఘటనలు ఉదాహరించారు. తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అట్టాడ ప్రసన్నకుమార్ అనే వ్యక్తి పెట్టిన పోస్టింగులను పోలీసుల ఎదుట ఉంచి, టీడీపీ నేత నాగరాజును అంతమొందించేందుకు బీహార్ సుపారీగ్యాంగ్‌తో హత్యాప్రయత్నం చేసిన కేసులో ఈ వ్యక్తి నిందితుడని తెలిపారు. లారీ యూనియన్ పోలీసుల అనుమతితో స్టిక్కర్లు అంటించుకుంటే... తమకేమిటి సంబంధమని ప్రశ్నించారు. ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రమేయం లేదన్నారు. విశాఖలో వ్యాపారం చేసుకునే తన భర్తపై నిందలు వేస్తూ బరితెగించి ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో ఒక పోస్టును ఫార్వర్డ్ చేశానని, అప్పట్లో పలాస నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా ఉన్న తనపై సిఐడి కేస్ పెట్టించిన సంఘటనను గుర్తుచేశారు. అప్పలరాజు కుటుంబంపై తమ నాయకులేమీ అబద్ధాలు మాట్లాడడం లేదని, 42వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయిన అప్పలరాజు సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. తప్పు చేస్తే మా పేర్లతో, ఫోటోలతో వార్తలు రాసే స్వేచ్ఛ మీడియాకు ఉందన్నారు. బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, అట్టాడ ప్రసన్నకుమార్, మురళి అనే వ్యక్తులు తమ కుటుంబ ప్రతిష్ఠను దిగజార్చేందుకు కుట్ర చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నాలుగు రోజులుగా ఒక ఛానల్లో తప్పుడు వార్త వేసి, మళ్లీ దాన్ని సరిదిద్దుకునేందుకు మరో వార్త ప్రసారం చేసి సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.


## ధర్మపురం లో పొలం పిలుస్తోంది



**ఇచ్చాపురం, జులై 22(వార్త):** వ్యవసాయ కార్యక్రమాల్లో భాగంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం ధర్మపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన పంటగా సాగు చేస్తున్న వర్షాధార వరి నాట్లు ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అజయ్ కుమార్ , పవన్ పాల్గొని రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొని మేధోమథనం జరిపారు.

# పీ4 సర్వేను కచ్చితంగా నిర్వహించండి

**- మున్సిపల్ కమిషనర్ రామారావు**



**పలాస, జులై 22(వార్త):** పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘంలో ప్రస్తుతం జరుగుతున్న పి 4 నీడ్ అసెస్మెంట్ సర్వే ప్రగతి పై అన్ని సచివాలయంల అడ్మిన్ కార్యదర్శులు, వెల్ఫేర్ కార్యదర్శులతో మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పి 4 నీడ్ అసెస్మెంట్ సర్వేను తొందరగా పూర్తి చేయవలసిందిగాను, ఈ సర్వేపై అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకొనుటకు కూడా వెనుకాడేది లేదని కమిషనర్ సెక్రటరీలను హెచ్చరించారు. అన్ని సచివాలయంల పరిధిలో అందరు కార్యదర్శులు కూడా ప్రతి ఇంటికి వెళ్లి జి.పి.ఎస్. ద్వారా సదరు కుటుంబం యొక్క పూర్తి వివరములు నిర్ణీత ఫార్మాట్ లో పూర్తి చేసి సదరు కుటుంబాన్ని ఫోటో తీసి అప్లోడ్ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ సమాచారాన్ని ఇచ్చిన వ్యక్తి ఆ కుటుంబంలో సభ్యులా? కాదా? అనే వివరములతో పాటు ఆ కుటుంబ%శీ% లోని ప్రతి వ్యక్తి యొక్క పూర్తి వివరములు కూడా ఆన్లైన్ ద్వారా సర్వే చేసి అప్లోడ్ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ సర్వేలో ఖచ్చితమైన పేదవారిని గుర్తించి వారిని బంగారు కుటుంబముగా నమోదు చేసి వారి యొక్క ప్రగతికి తోడ్పడే విధంగా ప్రతి కార్యదర్శి కూడా ఈ సర్వే ను ఖచ్చితంగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. పి 4 నీడ్ అసెస్మెంట్ ను కచ్చితంగా క్వాలిటీ గా చేయాలని తెలియజేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-కాశీబుగ్గ డి ఎస్ పి వెంకట అప్పారావు**

**పలాస, జులై 22(వార్త):** పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో ట్రాఫిక్ నిబంధనలు కఠిన తరము చేసి ఉన్నామని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, ఇందుకు ప్రజలంతా సహకరించాలని కాశిబుగ్గ డిఎస్పి వి వెంకట అప్పారావు కోరారు. మంగళవారం మధ్యాహ్నం కాశిబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ పి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, కార్మిక సంఘాల నేత దువ్వాడ శ్రీకాంత్, పట్టణ దేశం పార్టీ అధ్యక్షులు బడ్డ నాగరాజు, క్యాబు అసోసియేషన్ అధ్యక్షులు మల్ల శ్రీనివాసరావు, మల్లా రామేశ్వరం, లారీ యూనియన్ అధ్యక్షులు గణేష్, ట్రాన్స్పోర్ట్ ప్రతి నిధులు, సప్ప నవీన్, గాలి కృష్ణారావు, సీనియర్ జర్నలిస్టులు శివ జ్యోతి తదితరులు మాట్లాడుతూ ట్రాఫిక్ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రజాభిప్రాయం సేకరించిన అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ రాత్రి 9 గంటల నుంచి ఉదయం 8 గంటల లోపు లారీలు తమ సరుకులను గోదాములలోకి తరలించుకోవచ్చు అని, రోడ్డుమీద లోడింగ్ అన్లోడింగ్ చేయరాదని, ట్రాఫిక్కు ఇబ్బంది కలిగించే ఏ ఒక్క చర్యను అయినా ఉపేక్షించమన్నారు. కాశిబుగ్గ బస్టాండు ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని, అక్కడ ప్రయాణికులకు కాకుండా బస్టాండ్ ను మినీ బజార్ గా చిల్లర వ్యాపారాలు సాగించడం సరికాదని, దీనిని సరిదిద్దాలని ఎమ్మెల్యే శిరీష డీఎస్పీకి సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రముఖులు వివిధ సామాజిక కార్మిక సంఘాల తో పాటు మున్సిపల్ కమీషనర్ నడిపేనా రామారావు, సి.ఐ. లు పి సూర్యనారాయణ, కాశీబుగ్గ రూరల్ పోలీస్ స్టేషన్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ మార్కెట్‌పై ..

# మున్సిపాలిటీ ఉక్కుపాదం

**-రోడ్లపై షాపులకు కళ్లెం**

**-ప్లాస్టిక్ భారీ జరిమానాలు!**

**శ్రీకాకుళం, జులై 22(వార్త):** శ్రీకాకుళం నగరంలో ఎప్పటినుంచో ట్రాఫిక్ సమస్యలకు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారిన గుజరాతీపేట మెయిన్ రోడ్డులోని ముత్యాలమ్మ మార్కెట్‌పై శ్రీకాకుళం నగరపాలక సంస్థ కఠిన చర్యలకు ఉపక్రమించింది. అడ్డదిడ్డంగా, రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసిన షాపులపై మునిసిపల్ అధికారులు గట్టి పట్టు బిగించారు.

కమిషనర్ బివిడి ప్రసాదరావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, వ్యాపారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, మునిసిపల్ నిబంధనలకు అనుగుణంగా షాపులను క్రమబద్ధంగా అమర్చుకోవాలని సూచించారు. ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని వ్యాపారులను హెచ్చరించారు. అంతేకాకుండా, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని చాటుతూ, మార్కెట్ పరిధిలోని ప్రతి విక్రయదారుడు నిషేధిత సింగిల్–యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తే భారీ జరిమానాలతో పాటు ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత శానిటేషన్, ప్లానింగ్ సెక్రటరీలు కూడా పాల్గొన్నారు. నగర ప్రజల సౌకర్యార్థం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ మునిసిపల్ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాలు మార్కెట్‌లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టనున్నాయి.





## టెక్కలిలో కార్డన్ సెర్చ్

**శ్రీకాకుళం, జులై 22(వార్త):** నేర నియంత్రణ చర్యలలో భాగంగా టెక్కలి పోలీసు స్టేషన్ పోలీసు ఇన్స్పెక్టర్ ఎం. విజయ కుమార్ ఆద్వర్యంలో పోలీసులు మంగళవారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సోదాలు నిర్వహించి, విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయానికి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా టెక్కలి పోలిసు స్టేషనులు పరిధిలో సిఐ, ఎస్ఐల అధ్వర్యంలో పోలిసు సిబ్బంది వారి పరిధిలో ఉన్న పలు వార్డు, గ్రామాలలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి ఊరు చివర ప్రాంతాల్లో సోదాలు చేసి అక్రమ మద్యం, గంజాయి, నిల్వలుపై ఆరా తీశారు. పాత నేరస్థులు, ట్రబుల్ మాంగర్స్, కొత్త, అనుమానిత, నేర చరిత్ర కల్గిన వ్యక్తులు ఇళ్లల్లో సోదాలు నిర్వహించి, వారి జీవన విధానం, వృత్తి విధానం పై ఆరా తీసి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టి, నేర నియంత్రణ చర్యలు చేపడ్తున్న జిల్లా పోలీసులు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీల్లో ఏటువంటి, సరైన వాహన పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలు గుర్తించి, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్త వ్యక్తులు సమాచారాన్ని తెలపాలని సూచించారు.

## పురుషోత్తపురంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ



**ఇచ్చాపురం, జులై 22(వార్త):** పురుషోత్తపురం, ఏ ఎస్ పేట లలో 1,2 మరియు 3 వార్డు ల పరిధిలో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పై క్యూ అర్ కోడ్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సమన్వయ కర్త పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ ఉళాల భారతీ దివ్య, సుగ్గు ప్రేమ్ కుమార్, ప్రత్తి అన్వేష్, బొండాడ మహేష్, కాళ్ల సత్యం, లోకనాథం రెడ్డి, తిరుపతి, ఢిల్లీ, మదన్, ధర్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి సీసీ రోడ్డు



**కొత్తూరు, జులై 22(వార్త):** కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని మహాసింగి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి మంగళవారం నాడు సీసీ రోడ్డు పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ రహదారిని మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం కొరకు గ్రామ రైతులతో సంప్రదించి, వారి సంపూర్ణ సహకారంతో ఈ రోడ్డును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని అనుకోవడం జరిగిందన్నారు. “దేవాలయానికి రహదారి ఏర్పడటం వల్ల భక్తుల రాకపోకలు సులభతరం అవుతుంది. తద్వారా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుంది. ఇది దేవస్థానం అభివృద్ధికి తోడ్పడుతుంది. అలాగే, ఈ రహదారి రైతులకు కూడా ఎంతో ఉపయోగపడు తుంది,” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గ ప్రసాద్, కార్లేమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ నాయుడు, లోతుగెడ్డ ఇందిర రామ్, పడాల వెంకట కృష్ణ, లోతుగెడ్డ పవన్ కుమార్, దారపు కాశీబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

**పలాస, జులై 22(వార్త):** మున్సిపల్ కార్మికుల సమ్మె మంగళవారం నాటికి ఆరోరోజుకు చేరింది. ఈ సందర్భంగా కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సి హెచ్ మురగన్, కె వెంకట్, యం రవి, యస్ శంకర్ పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546